నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించిన నిందితుడిపై పీడీ యాక్ట్

నిందితుడికి పీడీయాక్ట్ ఉత్తర్వు కాపీని అందజేస్తున్న ఇన్‌స్పెక్టర్

సుబేదారి, జూన్ 20 : రాష్ట్రంలో తొలిసారిగా నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించిన నిందితుడిపై వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ పీడీ యాక్ట్ నమోదు చేశారు. నగరంలోని మట్టెవాడ పోలీసు స్టేషన్ పరిధికి చెందిన నిందితుడు వేద ప్రకాశ్ ఆరుగురి ముఠాతో రాష్ట్ర వ్యాప్తంగా నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తూ రెండు సార్లు పోలీసులకు పట్టుబడ్డాడు. పోలీసులు అతడి నుంచి రూ.49.52లక్షల నకిలీ విత్తనాలు, పురుగు మందులు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం మట్టెవాడ ఇన్‌స్పెక్టర్ గోపీరెడ్డి నిందితుడు ప్రకాశ్‌కు పీడీయాక్ట్ ఉత్తర్వు కాపీ అందజేసి పరకాల జైలుకు తరలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ఎవరైనా వరంగల్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తే వెంటనే 7799848333 నంబర్‌కు కాల్ చేయాలని కోరారు.

భూతగాదాపై సీపీకి ఫిర్యాదు

కమలాపూర్, జూన్ 20 : మండలంలోని వంగపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు నకిర్త చేరాలు భూతగాదాపై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్‌కు శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వంగపల్లికి చెందిన ఒగ్గె అయిలయ్య, నకిర్త రమేశ్, చిగిరి ఐలుకొమురు, మజ్జిగ రఘుపతి, ఒగ్గె అయిలయ్య దౌర్జన్యంగా నా భూమిలో నుంచి ఎక్స్‌కవేటర్లతో దారి తీస్తుండగా అడ్డుకున్నాను. దీంతో వారు సీఐకి ఫోన్ చేయగా, కానిస్టేబుల్‌ను పంపించి నన్ను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. సాయంత్రం వరకు పోలీస్ స్టేషన్‌లోనే సీఐ ఉంచినట్లు ఆరోపించారు. దారి తీయడంతో 2గుంటల భూమి కోల్పోయినట్లు చెప్పాడు. ఈ విషయంపై సీఐ హరికృష్ణను వివరణ కోరగా, డయల్ 100కు కాల్ రాగా, కానిస్టేబుల్‌ను పంపించి ఇరు వర్గాలను పిలిచి సమస్య పరిష్కరించుకోవాలని సూచించినట్లు తెలిపారు.

27న అప్రెంటిస్‌షిప్ జాబ్ మేళా

హనుమకొండ చౌరస్తా, జూన్ 20 : హనుమకొండలోని ప్రభుత్వ వృత్తివిద్యా జూనియర్ కాలేజీ ప్రాంగణంలో ఈ నెల 27వ తేదీన స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఒకేషనల్ ఎడ్యుకేషన్, ఆర్డీఎస్‌డీఈ ఆధ్వర్యంలో 2022 –2025 సంవత్సరంలో ఇంటర్ ఒకేషనల్ కోర్సుల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు అప్రెంటిస్‌షిప్ జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని జిల్లా ఇంటర్ విద్యాధికారి గోపాల్, ప్రిన్సిపాల్ శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకేషనల్ విద్యార్థులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ములుగు ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ భగవద్గీత, నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఒకేషనల్ కళాశాలల అధ్యాపకులు, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు శ్రీనివాస్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎన్పీడీసీఎల్ కాంట్రాక్టర్ల రింగ్

- కార్పొరేట్ ఆఫీస్ అధికారి హామీతో టెండర్ వేయని వైనం
- హనుమకొండ సర్కిల్‌లో ఇప్పటికే రెండుసార్లు గడువు పొడిగింపు
- జనరల్ పనులకు ధరలు పెంచాలని సీఎండీకి కాంట్రాక్టర్ల వినతి

హనుమకొండ, జూన్ 20 : రాజు తలుచుకొంటే దెబ్బలకు కొదువా అన్నట్లు ఉంది... హనుమకొండ నక్కలగుట్టలోని టీజీ ఎన్పీడీసీఎల్ కార్పొరేట్ ఆఫీసు అధికారుల పనితీరు. షెడ్యూల్ విడుదల చేసినప్పటికీ ధరలు పెంచాలని కోరుతూ కాంట్రాక్టర్లు హనుమకొండ సర్కిల్ పరిధిలోని జనరల్ పనులకు టెండర్ దాఖలు చేయడం లేదు. విద్యుత్ భవన్‌లోని ఈ విభాగంలోని ఉన్నతాధికారి ధరలు పెంచే విషయంలో సదరు కాంట్రాక్టర్లకు హామీ ఇవ్వడంతోనే వారు ముందుకు రాలేదనే ప్రచారం జోరుగా సాగుతున్నది. గత సంవత్సరం కూడా ఇలాగే చేసి 5శాతం లెస్ కాస్ట్‌తో టెండర్ వేశారు. కాగా, ఆ ఉన్నతాధికారి ధరల పెంపుపై అభయం ఇవ్వడంతో పాటు విషయాన్ని టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ దృష్టికి తీసుకెళ్లాలని సూచించగా, ప్యానల్ కాంట్రాక్టర్లు సీఎండీ వరుణ్‌రెడ్డికి వినతిపత్రం అందజేసినట్లు సమాచారం. ధరల పెంపుపై ఆ విభాగంలో చక్రం తిప్పుతున్న ఉన్నతాధికారి కూడా ఈ విషయాన్ని సీఎండీ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆఫీసులో గుసగుసలు వినిపిస్తున్నాయి. శుక్రవారంతో రెండో గడువు ముగియనున్న నేపథ్యంలో మరోసారి గడువు పెంచే అవకాశం ఉందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. హనుమకొండ సర్కిల్ పరిధిలో బ్రోకెన్ పోల్స్ స్థానంలో కొత్త పోల్స్, ఎల్‌టీ లైన్స్ ఏర్పాటు, వ్యవసాయానికి సంబంధించిన లైన్లు, ఇండస్ట్రీస్ సర్వీసెస్ లాంటి చిన్న చిన్న జనరల్ పనులకు (రూ.10లక్షల లోపు) గత నెల 6వ తేదీన టెండర్ షెడ్యూల్ విడుదల చేశారు. అదే నెల 21న గడువు ముగిసినప్పటికీ ఒక్క టెండర్ కూడా దాఖలు కాకపోవడంతో మరో 15 రోజులు గడువు పెంచారు. అయినప్పటికీ షెడ్యూల్ దాఖలు కాకపోవడంతో రెండోసారి గడువు పెంచారు. ఈ గడువు 20వ తేదీతో ముగినుండగా ఇప్పటికీ ఒక్క షెడ్యూల్ దాఖలు కాకపోవడం విశేషం. అధికారులు కాంట్రాక్టర్లను సముదాయించినప్పటికీ ధరలు పెంచాల్సిందేనని పట్టుపట్టినట్లు సమాచారం. అంతేకాక కొందరు కాంట్రాక్టర్లు టెండర్ వేసేందుకు ముందుకు వచ్చినా అడ్డుకున్నట్లు తెలిసింది. కాగా, ప్యానల్ కాంట్రాక్టర్ల టెండర్ విషయంలో కార్పొరేట్ ఆఫీసులో ఆ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న ఉన్నతాధికారి కాంట్రాక్టర్లకు అండగా నిలిచారనే ప్రచారం ఉన్నది. టెండర్ల విషయంపై ఎస్ఈ మధుసూదన్‌రావును సంప్రదించగా, ఇప్పటికే రెండు సార్లు గడువు పెంచామని, మరోసారి పెంచే అవకాశం ఉన్నదని, అయినప్పటికీ కాంట్రాక్టర్లు ముందుకు రాకపోతే ఎన్పీడీసీఎల్ కార్పొరేట్ ఆఫీసు కామన్ ఎస్ఎస్ఆర్ ప్రకారం నిర్ణయం తీసుకొంటామని తెలిపారు.

కేయూలో ప్రశాంతంగా బోధనేతర ఉద్యోగుల ఎన్నికలు

ఓటు హక్కు వినియోగించుకుంటున్న కేయూ బోధనేతర ఉద్యోగులు

హనుమకొండ చౌరస్తా, జూన్ 20 : కేయూ బోధనేతర ఉద్యోగుల (నాన్ గెజిటెడ్, నాలుగో తరగతి ఉద్యోగులు) సంఘాల ఎన్నికలు శుక్రవారం ఉదయం 11 నుంచి 2 గంటల మధ్య ప్రశాంతంగా ముగిసినట్లు ఎన్నికల అధికారి, పరీక్షల నియంత్రణ అధికారి రాజేందర్ తెలిపారు. క్యాంపస్, సుబేదారి కాలేజీలు, కొత్తగూడెం యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ, ఖమ్మం పీజీ కాలేజీ ఉద్యోగులు పాల్గొన్నారని, ఈ నెల 21న ఉదయం 11గంటలకు విశ్వవిద్యాలయ సెనేట్ హాల్‌లో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని తెలిపారు. నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘంలో అధ్యక్ష పదవికి బీ నవీన్‌కుమార్, జీ నిరంజన్, ఉపాధ్యక్ష పదవికి మహమూద్ యూనస్, పీ భాస్కర్, జనరల్ సెక్రటరీ పదవికి వీ తిరుపతి, సయ్యద్ అక్రం, జాయింట్ సెక్రటరీ (ఆర్గనైజింగ్) పదవికి ఏ సతీశ్‌బాబు, బీ రాజు, జాయింట్ సెక్రటరీ (ఆర్గనైజింగ్ మహిళా) పదవికి బీ కృష్ణవేణి, గౌసియా బేగం, సీహెచ్ దేవమ్మ, జాయింట్ సెక్రటరీ (రిక్రియేషన్) పదవికి జీ మధుకర్, టీ ప్రభాకర్, పీ సుశీల్, ట్రెజరర్ పదవికి సీహెచ్ ప్రవీణ్‌కుమార్, టీ దామోదర్ బరిలో ఉన్నారన్నారు. అలాగే నాలుగో తరగతి ఉద్యోగుల సంఘంలో అధ్యక్ష పదవికి పీ గుమ్మయ్య, మహమూద్ నిజాముద్దీన్, జాయింట్ సెక్రటరీ (ఆర్గనైజింగ్) పదవికి మహ్మద్ వలీ పాషా, టీ రాజేశ్వర్, జాయింట్ సెక్రటరీ (రిక్రియేషన్) పదవికి ఎన్ ఐలయ్య, పీ వేణు, ట్రెజరర్ పదవికి టీ తిరుమల్‌సింగ్, పీ రామనాథం బరిలో ఉన్నట్లు తెలిపారు. అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్‌గా పీ శ్రీధర్ వ్యవహరించగా, వివిధ కళాశాలల పోలింగ్ కేంద్రాల్లో సహాయ రిజిస్ట్రార్‌లు పోలింగ్ ఆఫీసర్లుగా వ్యవహరించారు. పర్యవేక్షకుడు కే శ్రీనివాస్ పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

యోగా మహోత్సవంలో పాల్గొన్న ప్రధాన న్యాయమూర్తులు, న్యాయ మూర్తులు

హనుమకొండ, జూన్ 20 : దేశంలో పుట్టిన యోగా విశ్వవ్యాప్తం కావడం భారతీయులందరికీ గర్వకారణమని, యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందొచ్చని వరంగల్ జిల్లా కోర్టు సూపరింటెండెంట్ ఆకుతోట ఇందిర, పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు అన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం బాలసముద్రంలోని చిల్డ్రన్ పార్కులో యోగా కార్యక్రమం నిర్వహించారు. యోగా టీచర్ బత్తుల రాజేందర్, లకావత్ చిరంజీవి, సదానందం, శివశంకర్, రవీందర్, నవీన్, శోభ, కళావతి, సుమ, భాస్కర్ పాల్గొన్నారు.

యోగా దినోత్సవానికి విస్తృత ఏర్పాట్లు..

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో శనివారం ఉదయం 6 గంటలకు హనుమకొండలోని చారిత్రక వెయ్యి స్తంభాల ఆలయంలో వేడుకలు నిర్వహించనున్నారు. కలెక్టర్ స్నేహా శబరీష్, జిల్లా అధికారులు పాల్గొనే వేడుకలో ఔత్సాహికులు, యోగా సాధకులు పాల్గొనాలని అధికారులు ఒక ప్రకటనలో కోరారు.

కోర్టు ప్రాంగణంలో యోగా మహోత్సవం..

వరంగల్ లీగల్ : కోర్టు ప్రాంగణంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా మహోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీబీ నిర్మలా గీతాంబ, విశిష్ట అతిథిగా హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పట్టాభి రామారావు హాజరయ్యారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా గురువు శోభా బృందం ఆధ్వర్యంలో ఆసనాలు, శ్వాస పద్ధతులు ప్రదర్శించారు. యోగా టీచర్ భాస్కర్ యోగా ఆవశ్యకతపై వివరించారు. కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు సాయి కుమార్, క్షమాదేశ్ పాండే, వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వలుస సుధీర్, జనరల్ సెక్రటరీ రమాకాంత్, వైస్ ప్రెసిడెంట్ మైదం జయపాల్ పాల్గొన్నారు.

హెచ్‌సీఏ అండర్-19 ఉమ్మడి జిల్లా జట్టు ఎంపిక

ఎంపికైన క్రీడాకారులతో కార్యదర్శి శ్రీనివాస్

హనుమకొండ చౌరస్తా, జూన్ 20 : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల చివరి వారం నుంచి జరగనున్న హెచ్‌సీఏ అండర్– 19 లీగ్ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టును ఎంపిక చేసినట్లు కార్యదర్శి చాగంటి శ్రీనివాస్ తెలిపారు. 6 నుండి 19వ తేదీ వరకు జరిగిన అండర్–19 ఇంట్రా డిస్ట్రిక్ట్ లీగ్‌లో (వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి, జనగామ, ములుగు, మహబూబాద్ జట్ల క్రీడాకారులు) బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన 18 క్రీడాకారులతో శుక్రవారం కరుణాపురంలోని వంగాలపల్లి క్రికెట్ మైదానంలో తుది జట్టును ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ టోర్నమెంట్‌లో బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా బీ సాత్విక్, బౌలర్‌గా శ్రీకాంత్, అల్‌రౌండర్‌గా ఎన్ మనీష్ కుమార్‌ను ఎంపిక చేసినట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు పెద్ది ప్రవీణ్‌గౌడ్, జిల్లా సంయుక్త కార్యదర్శి బస్వరాజు ఉపేందర్, శంకర్, పవన్ పాల్గొన్నారు. కాగా, ఎంపికైన జట్టులో బీ సాత్విక్, వీ ప్రీతేష్, పీ రంగారావు, ఓ సుకుమార్, బీ దయానంద్, జే విశ్వక్‌సాయి, పీ శ్రీకాంత్, ఎం మనీష్‌కుమార్, డీ మన్‌దీప్ సింగ్, ఎం పుజిత్, వీ అశ్విత్, బీ చరణ్, సీ జశ్వంత్, బీ మనోజ్, కే రిత్విక్, బీ విత్తేష్, ఎం రామ్‌చరణ్, ఎం రాణాచరణ్, స్టాండ్ బైగా ప్రవీణ్, పార్థిబన్, లక్ష్మణ్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ఎలాంటి విద్యార్హత లేకున్నా ఫర్వాలేదు. మంచి వాక్చాతుర్యం కలిగినవారు మా సంస్థలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం. 7981217883.
NT-325336

★ఉమ్మడి వరంగల్ జిల్లాలో 10th, ఇంటర్, డిగ్రీ పాసైనవారు అర్హులు. ఆకర్షణీయమైన జీతం రూం+భోజనం ఫ్రీ, ఇన్సెంటివ్స్ కలవు. సెల్: 7337378927, 7842425065.
NTW-337101

BUSINESS OFFER

★Need Monthly Returns? Get your Own International Capital Market Trading Account. Profit Sharing/Fixed Returns, Safe & Secure. 6301859174.
NT-325295

CHANGE OF NAME

I MOODIKE LAVANYA W/O MOODIKE SAMMAIAH(Late) R/o H.No. 9-65/2, Dubbapally, Chelpur(V), Ghanpur(M), Jayashankar Bhupalpally District, TG. I Declare that Myself MOODIKE LAVANYA alias MODIKA LAVANYA is the one and the same person. for all future purposes.

DOCUMENT MISSING

I, MASHETTI PADMA W/O MASHETTI SURYA NARAYANA,R/o H.No.2-72, Chinnamadur village, of Devaruppula Mandal, Jangaon District, My OriginalSale Deed, vide document No.358/1998, dated 27-02-1998 SRO, Jangaon is lost. While travelling on 16-06-2025 Bus Journey from my village To Devaruppula. So can found it
Please Call 9553999669.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

నేడు 'డయల్ యువర్ వరంగల్-1 డీఎం'

హనుమకొండ చౌరస్తా, జూన్ 20 : ఆర్టీసీ వరంగల్–1 డిపోలో ప్రయాణికుల సౌకర్యార్థం ఈ నెల 21న డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డీఎం అర్పిత తెలిపారు. హైదరాబాద్, నిజామాబాద్, సిద్దిపేట, పాలకుర్తి, తరిగొప్పుల రూట్ల ప్రయాణికులు ఉదయం 11 నుంచి 12 గంటల వరకు 9959226047 నంబర్‌లో సంప్రదించి తమ సలహాలు, సూచనలు అందజేయాలని ఆమె ఆ ప్రకటనలో కోరారు.

సీఆర్పీఎఫ్ స్థలంలోనే స్కూల్ నిర్మించాలి

హనుమకొండ చౌరస్తా, జూన్ 20 : సీఆర్పీఎఫ్‌కు కేటాయించిన స్థలంలోనే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మించాలని డిమాండ్ చేస్తూ కేయూ రిజిస్ట్రార్ రామచంద్రంకు కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్‌కుమార్, యూఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ రాజేశ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల చరణ్ మాట్లాడుతూ.. యూనివర్సిటీ భూమి విద్యార్థులకు ఉపయోగపడకుండా సీఆర్పీఎఫ్ ఆధీనంలో ఉండడం బాధాకరమన్నారు. ప్రభుత్వంతో మాట్లాడి కొత్త హాస్టల్ ఏర్పాటు, డిపార్ట్‌మెంట్ల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించేలా ఒత్తిడి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు రాకేశ్, దీక్షిత్‌రెడ్డి, ప్రశాంత్, రఘు, రాజేశ్, పవన్ పాల్గొన్నారు.

లాభసాటి వ్యవసాయ విధానం కోసం పోరాడాలి

ఆత్మకూరు, జూన్ 20 : లాభసాటి వ్యవసాయ విధానం కోసం ఐక్యంగా రైతాంగ పోరాటాలను నిర్మించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నాగయ్యపల్లి గ్రామంలో 9 మంది రైతులతో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలన్నారు. వ్యవసాయ కుటుంబాలకు చెందిన వారికి ఉచిత విద్య, వైద్యం అందించాలన్నారు. ప్రభుత్వ గ్యారెంటీతో విత్తనాలు, ఎరువులకు 75శాతం సబ్సిడీ ఇవ్వాలన్నారు. 50 సంవత్సరాలు దాటినన రైతులకు రూ.10వేల పెన్షన్ మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, జిల్లా కమిటీ సభ్యులు నేరెళ్ల రాజిరెడ్డి, నల్ల నర్సిరెడ్డి, పోగుల రవీందర్, పోగుల సుగుణాకర్, గుండాల వీరన్న పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాల వార్షిక నివేదిక విడుదల

హనుమకొండ చౌరస్తా, జూన్ 20 : సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పౌర సంబంధాల కార్యాలయం రూపొందించిన 2024–25 ప్రెస్, మీడియా క్లిప్పింగ్స్ నివేదికను కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పత్రికల్లో వచ్చే కథనాలు, వార్తలను డాక్యుమెంటేషన్ చేస్తే ముందు తరాలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కేయూ రిజిస్ట్రార్ రామచంద్రం మాట్లాడుతూ.. సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందిన మ్యానువల్ డాక్యుమెంటేషన్ తప్పనిసరి అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ హరికుమార్, పూర్వ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ఆదిరెడ్డి పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాల వార్షిక నివేదిక విడుదల చేస్తున్న వీసీ ప్రతాప్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జ్యోతి

నేడు 'భద్రకాళి' పాలకమండలి ప్రమాణ స్వీకారం

హాజరుకానున్న మంత్రి కొండా సురేఖ

వరంగల్, జూన్ 20 : నగరంలోని ప్రసిద్ధ భద్రకాళీ ఆలయ పాలక మండలి ప్రమాణ స్వీకారం శనివారం నిర్వహించనున్నారు. పదేళ్ల తర్వాత ఏర్పాటైన పాలక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఉదయం 11.30 గంటలకు చైర్మన్‌తో పాటు 12 మంది డైరెక్టర్లు, ఒక్కరు ఎక్స్ అఫీషియో సభ్యుడు ప్రమాణ స్వీకారం చేస్తారని ఈవో శేషుభారతి తెలిపారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి హాజరవుతారని తెలిపారు.

పోలీసులపై గౌరవం పెరిగేలా పనిచేయాలి

సీపీ సన్‌ప్రీత్ సింగ్

సుబేదారి, జూన్ 20 : ప్రజల్లో పోలీసు శాఖపై గౌరవం పెంపొందించేలా సేవలు అందించాలని వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్ ఉద్యోగోన్నతి పొందిన ఎస్సైలకు సూచించారు. ఉద్యోగోన్నతి పొందిన ఎస్సైలు సుధాకర్, పోచయ్య, ఎం రమేశ్, పీ రమేశ్, ఎం సుధాకర్ శుక్రవారం హనుమకొండలోని కార్యాలయంలో సీపీని మర్యాదపూర్వకంగా కలిశారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

న్యూశాయంపేట, జూన్ 20 : పశ్చిమ నియోజవర్గ అభివృద్ధే లక్ష్యమని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. రూ.41 లక్షలతో రెవెన్యూ కాలనీ నుంచి ఆటో స్టాండ్ జంక్షన్ వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ నిర్మాణ పనులను కార్పొరేటర్ ఏనుగుల మానసారాంప్రసాద్‌తో కలిసి ఆయన శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ప్రతి ప్రాంతానికీ అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కట్టుబడి ఉన్నానన్నారు.

అంబులెన్స్ తనిఖీ

ధర్మసాగర్, జూన్ 20 : ధర్మసాగర్‌లోని 108, 102 అంబులెన్స్‌ను జిల్లా మేనేజర్ మండల శ్రీనివాస్ తనిఖీ చేశారు. వాహనంలోని పరికరాలు, రికార్డులను పరిశీలించారు. అత్యవసర వైద్యానికి సంబంధించిన మందులను తనిఖీ చేశారు.మెడికల్ టెక్నీషియన్ నాగేశ్వర్‌రావు, పైలట్ కొట్టె సుధాకర్, చిత్తునూరి ప్రవీణ్ కుమార్, దినేశ్ ఉన్నారు.

సీసీ కెమెరాల తనిఖీ

ఆత్మకూరు, జూన్ 20 : గూడెప్పాడ్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శుక్రవారం రాత్రి సీఐ సంతోష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీపీ ఆదేశాల మేరకు గ్రామంలోని ముఖ్యకూడలి వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించామన్నారు. కార్యక్రమంలో ఎస్సై తిరుపతి పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

మాట్లాడుతున్న డీఆర్‌వో వైవీ గణేశ్

హనుమకొండ, జూన్ 20 : గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, వాటి భారిన పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని జిల్లా రెవెన్యూ అధికారి వైవీ గణేశ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నషా ముక్త్ భారత్ అభియాన్ జిల్లా కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రగ్స్ వినియోగం ప్రపంచానికి సామాజిక సమస్యగా పరిణమించిందన్నారు. దేశ అభివృద్ధిలో చోదక శక్తిగా నిలిచే యువత డ్రగ్స్, ఆల్కహాల్ మత్తులో చిక్కుకొని తమ శక్తి సామర్థ్యాలు నిర్వీర్యం చేసుకుంటున్నారన్నారు. జూన్ 26న నిర్వహించే అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన వారోత్సవాలు నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. కార్యక్రమంలో పరకాల ఆర్డీవో నారాయణ, డీఎంహెచ్‌వో అప్పయ్య, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, నార్కోటిక్స్ డీఎస్పీ సైదులు, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, డీఈవో వాసంతి, కాజీపేట ఏసీపీ ప్రశాంత్‌రెడ్డి, సామాజిక కార్యకర్త ఈవీ శ్రీనివాసరావు, ఎఫ్ఆర్‌వో రవికృష్ణ, హోప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఆచార్య, హెల్పింగ్ హ్యాండ్ డీ అడిక్షన్ కేంద్రం బాధ్యుడు రాము పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిలిపివేయడం దారుణం

బీఆర్ఎస్ జిల్లా నేత వెంకటేశ్వర్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా, జూన్ 20 : రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ నిలిపి వేయడం శోచనీయమని బీఆర్ఎస్ జిల్లా నేత చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను విస్మరించి విద్యార్థుల భవిష్యత్తును అంధకారం చేస్తున్నదన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజులు చెల్లించాలని ఒత్తిడి తెస్తుండటంతో విద్యార్థులు మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అనేక మంది తమ చదువులు కొనసాగించలేని పరిస్థితిలోకి పోతున్నారని, ఫీజు రీయింబర్స్‌మెంట్ కొనసాగించాలని డిమాండ్ చేశారు.

ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన నర్మద

ఐనవోలు, జూన్ 20 : ఎంపీడీవోగా నర్మద శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ మైనార్టీ వెల్ఫేర్ డిపార్టుమెంట్‌లో సేవలందించిన ఆమె బదిలీపై ఐనవోలుకు వచ్చారు. గతంలో ఇక్కడ ఎంపీడీవోగా పని చేసిన పులి వెంకటేశ్వర్లు ఇటీవల ఉద్యోగ విరమణ పొందారు. మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్